


# ఏకలవ్యుడు

"పది" అంది వకీలుగారింటి గడియారం.

"కాదుస్మీ" అంది పక్కవాటాలో మేష్టరుగారి గడియారం.

* * *

ఆరాత్రి పదిగంటల వేళ ఈ విధంగా, పదీ అయిందని రైల్వేగడియారాలూ కాలేదని రేడియోగడియారాలూ అభిప్రాయ పడుతున్నాయి. పురోగమనం అంటే మరి ఇదయ్యో చిల్లరగడియారాలు గంట క్రితమే పదికొట్టేసి, పన్నెండనడానికి సిద్ధంగా ఉన్నాయి.

ఓకాలు కళ్ళానని చెప్పి సినిమా చూసి వచ్చిన పురుష పుంగవులు, కలత నిదురలో లేచి తలుపు తెరచిన కాంతల నునులేత బుగ్గల పొదరు పొరమీద తేలిగ్గా చిటికె వేసి, "ఏడున్నరకే పడుకున్నావేం తల నొప్పిగా ఉందా" అని కుశలం అడుగుతూ బుకాయించి తమకు ఆకలిలేని వైనాన్ని వెల్లడించి, పునరుద్ఘాటించి హడావుడిగా నిద్రనటిస్తున్నారు.

గోదావరీతీరాన సీరియల్ విరహ గీతాలాపన వల్ల బాధపడి పడి, మగవాడి ఘోంచే వాక అని స్థిమితపడి, ఆవేళ ఇల్లు చేరిన రోమియోలు పొంగి పొరలే వేదనని, అమ్మ [illegible] చివాట్లనీ, ఎదురుగుండా కంచంలో [illegible]న్న పాడి మెతుకుల్ని కలిపి మింగుతున్నారు.

## 1

'పది' అంది వకీలు సుబ్బారావుగారి గడియారం.

"సరిగ్గా ఈ పాటికి సీత హైదరాబాద్‌లో పడుకోబోతూ ఉంటుంది" అనుకున్నాడు సీతద్వందనీయం కంఠశోషపెట్టిన గురునాథరావు.

"ఇందాక కాదు. ఇప్పుడే పది అయింది" అంది గురునాథరావు పడుకున్న గదిలో గడియారం, చేతనైనంత గంభీరంగా.

**ముళ్ళపూడి వెంకట రమణ**

'హు' అనుకున్నాడు గురునాథరావు కట్టిగా.

పక్కవాటాలో లీడరు సుబ్బారావుగారికీ ఇక్కడ గురునాథం తండ్రి రామనాథంగారికీ అభిప్రాయ భేదాలున్నాయి. కాబట్టి, స్వామి భక్తిగల వారి వారి గడియారాలూ రోజూ రాత్రి పదిగంటల వేళలాంటి దానికి విభిన్నాభిప్రాయాలు ప్రకటిస్తాయి.

ఇలా విభిన్నాభిప్రాయాలు గలవారు ఇరుగూ పొరుగులుగా ఉంటూ శాంతియుతంగా సహజీవనం చేయవచ్చునన్న ఆమాట కొస్తే, పంచశీలాలని నమ్మినవాడు గురునాథరావు. అందులోనూ, పక్కవాటా వకీలుగారికూతురు ఇవతలివాటాలో పెళ్ళి కానిపిల్లాడి హృదయాన్ని అపహరించి అట్టే పెట్టుకున్నప్పుడు మార్గాంతరం లేదు.

అయితే, ఈ సహజీవనం ఏర్పాటుమీద గురునాథరావుకి ఎంతగురి ఉన్నా అటువాళ్ళ, ఇరుగుపొరుగు గడియారాలు రెండూ చెరో అభిప్రాయం ప్రకటించడంతో కొంత ఇబ్బ ముంది పోయింది.

[illegible] సీత హైదరాబాద్‌లో పడుకొనిఉంటుందీ అన్నవిషయం సందిగ్ధంగా ఉండిపోయింది. ఇంకొంతకాలానికి, అది అతని పాలిట జీవన్మరణ సమస్య అయి పోయింది.

కాలేజీలో ఓ ప్రేయసి, గది పక్కమీద ఓ జూలియట్, గోదావరో [illegible] ఓ కారుకళ్ళ దారిలో ఓకుందరి, ఇలా ప్రేయసీమణుల జాబితా పెరుగుతుని, ఏకరేపా ఊరువెళ్తే, తాత్కాలికంగా అభాలీధ [illegible] చేయడానికి విడిగా "స్టాండ్ బై" (ప్రత్యామ్నాయ ప్రేయసీమణులు) ఓ జాబితా, మామేహాసిద్ధంగా ఉంచుకొని ప్రాతినిధ్యపరీ జూలియట్లకు వేరే తయారుచేసుకున్న వాళ్ళకి ఈ "ఏకలవ్య" ది కష్టాలు తోచవు.

అవకాశవాది అభిప్రాయాలలా, ఉగాదినో ప్రేయసిని మార్చుకునే వీళ్ళకి ఈ సమస్య, కొత్తగా అమావాస్యలా రూపరేఖారహితంగానూ, పిరికివాడి అభిప్రాయంలా అయోమయంగానూ, ఎన్నికల

# ఏకలవ్యుడు

శాస్త్రాలంలా అసంగతంగానూ, కనబడు తుంది.

హైదరాబాద్‌లో ఒక సీత ఎన్ని గంటలకి నిద్రపోతే ఏమొచ్చు అని హేళన చేసి తేలిగ్గా కొట్టి పారేస్తారు.

కాని గురునాథరావు నిక్కమైన "ఏక లవ్యుడు." సీతని చూశాడు; ప్రేమించాడు, ఇంకెవరినీ చూడలేదు. చూసినా ప్రేమించ లేదు.

సీతే నా జీవితం అనుకున్నాడు.

'సీతే నా జీవితగీతి' అని తరవాత ఓ ప్రేమ గీత వ్రాశాడు. బాగుండలేదంది సీత. సరేనని చింపేశాడు గురునాథం.

ఆ తరవాత ఎన్నాళ్ళయినా అతడు సీతని ప్రేమించసాగాడు (పాటలు వ్రాయకుండా) కాలేజీలో చాలమంది అతన్ని లోకువకట్టి, 'ఏకలవ్యుడు' (ఒక ప్రేయసిగలవాడు) అని పేరు పెట్టారు.

అయినా గురునాథరావు ఈ వ్రతం ఉల్లంఘనకి వడికట్టలేదు. అందులో కొన్నాళ్ళయి, సీత, పక్కవాటా అమ్మాయి అయింది.

సీత కాఫీతాగడం అలవ్యం అయితే, అసంగతి తెలియకపోయినా, ఇవతలి వాటాలో గురునాథరావుకి తకీమని తల నొప్పి వచ్చేది, అతనికి తలనొప్పి వచ్చిన తక్షణం సీత కాఫీతాగేసేది తెలియకుండానే.

అందువల్ల, సీత హైదరాబాద్‌లో ఆ రాత్రి ఏ పదిగంటలకి పడుకొని ఉంటుం దన్న విషయం తెగని సమస్యఅయిపోయింది. ఇండియన్ స్టాండర్డ్ టైమ్ తెలిస్తే బాగుండు ననిపించింది.

అందువల్ల ఆరాత్రి పదిన్నర ప్రాంతాల్లో ఎవరో హఠాత్తుగా దబదబతలుపు కొట్టడంతో "ఇండియన్ స్టాండర్డ్ టైంఎంతో నాకు తెలియ చెప్పడానికి సీత పంపిన దూత" కాబోలు అన్న అభిప్రాయంతో గురునాథరావు చెంగున గంతువేసి పరుగెత్తి తలుపుతీసి, "ఎంత?" అన్నాడు అర్జెంటుగా.

తలుపవతల నిలబడిన పల్లటి, సన్నటిపాటి చిన్నసైజు శాల్తీ బొల్లుసిగ్గు పడిపోయి, తల క్రిందుకైపోయి, సంతోషం ఆశ్చర్యం నటించి "మూడున్నరచాలు ఇప్పటికి" అంది టూకీగా.

మూసున్న తలుపుని గురునాథరావు క్రుళ్ళి పడి కళ్లు విప్పార్చిచూశాడు. "టీ, సిగరెట్లూ కూడా లేకుండా, లేవన్న సంగతి తెలియకుండా ఇలా రాత్రి మూడున్నరదాకా సీత గురించి బెంగెట్టుకుంటున్నాను కాబోలు" అనుకుంటూ.

ఐతే ఉత్తరక్షణంలో, ఎదటకనబడ్డశాల్తీకి సీత పంపలేదు దేవదూతకి పోలికలేం కనబడ లేదు. గురునాథానికి.

"మరి నువ్వెవ్రటా" అన్నాడు.

"కాదుమరి, పూర్తిగా 'సేసే' కవలం సేసే." అన్నాడు తుకారాం వినమ్రభావంతో మందంగా నవ్వేస్తూ.

గురునాథం గబుక్కున తలుపు గడియ వేసేయబోయాడు.

కాని దూరదృష్టిగల తుకారం అప్పటికే తలుపవతల కాలు పెట్టేశాడు.

"మూడున్నర కాకపోతే రెండున్నర చాలులే" అన్నాడు.

"అణన్నర కూడా ఇవ్వను" అన్నాడు గురునాథం.

"మహర్వగా ఎంతకావాలని నువ్వే భోజ రాజు లోపల అడిగావు. పోనీ అణా కునాఇయ్యి టీ తాగిపోతాను." అన్నాడు తుకారాం. గురునాథం జేబులో సిగరెట్లు తీసుకుంటూ.

"దమ్మిడీకూడా ఇవ్వను ... నే నడిగింది టైమెంత అని."

"బ్రదర్! నీ ఎడంగుండెలో వాచీ వుయుంది?...ఇంత కర్కశంగా మాట్లాడు తున్నావే నీ హృదయం ఏమయిపోయిందీ, అంటు" అన్నాడు తుకారాం విస్తుపోయి.

"నాది ఇక్కడ లేదోయ్. హైదరాబాద్ వెళ్ళింది" అన్నాడు గురునాథం చిరాగ్గా.

"ఓస్ ఇంతేగదా! మళ్లా ఎల్లుండి సోమ వారం హద్దుకి ఇక్కడ సిద్ధం అవుతుందిగా అప్పుడు వచ్చు చెబుదుగానిలే. ఇప్పుడు అడిన మాట తప్పకు...నాసత్యవంతుడివిగాదూ... నా హరిశ్చంద్రుడివిగాదూ."

"అబ్బఅటు. సీత వదిలేజాలదా కారానంటిగదా. ఎలుంతే వస్తుందని ఎవరు చెప్పారు."

"తుకారాం న్యూస్ సర్వీస్ వారు సరియైన సమాచారాన్ని చవకైన ధరలకే విక్రయించె దరు" అన్నాడు తుకారం.

"అక్కరలేదులిచ్చేస్తాను. త్వరగా చెప్పు బాబూ."


"అట్టే మాటకదా లేక అరుపైసాలు ఇస్తేచాలు. వెళ్ళదోసెడదా కొనుక్కుటా. ఒక్కటే చేద్దుగాని" అన్నాడు తుకారాం.

* * *

పైవిధంగా పోక లక్కున్న మూడు రూపా యలు పెట్టి గురునాథరావు కొనుక్కున్న సమాచారం సారాంశం, మూడో నాటికల్లా సీత హైదరాబాద్ నుండి తిరిగి రాబోతున్న దని.

"ఏం ఢిల్లీ వెళ్ళదా మరి? కొంపదీసి—" అన్నాడు గురునాథరావు.

"రైట్ సర్. కరెక్టండి. అక్షరాలా నిజ మండి. మీ కాబోయిన మామగారు అవాలను

చర్మపుబాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, పొంటిపులు, తామర, కాలిపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చుడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.

"రమణీస్ బేబీ గ్రైప్"




తయారుచేయువారు:

ది సౌత్ ఇండియన్
మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు:

సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్.
విజయవాడ, సికింద్రాబాద్.
బరంపురం (గంజాం), బొంబాయి. బెంగుళూరుసిటీ.

ఉన్నా మినిస్టరు అవటం లేదండి..."

గురునాథరావు ఉలిక్కిపడ్డాడు. "నీ దిన కాల చీకటినిండా వేలాది శ్రోతలు మధ్యలో నిల్చున్నా లేవిట్రా? ఎవడువాడు?" అన్నాడు కంగారుగా.

"ష్ అప్పుడే కాదు. ఆగండి" అన్నాడు తుకారాం. చీకట్లోకి అభినయిస్తూ. ఆ అశరీర వాణి ఆగింది.

"మాటాడవేంరా" అన్నాడు గురునాథం కసురుతూ.

"...ఆడేనండి మీరనుకున్నట్టే... మీ మావగారికి మినిస్టరు ఛాన్సు రాదుటండీ... అందుకేమో ఢిల్లీ ఇంకెందుకని..."

"భష్. శౌర్యయ్యండి. మిమ్మల్ని కాదు. నన్నా వాడు అడిగింది" అన్నాడు తుకారాం గట్టిగా. అశరీరవాణి మళ్ళీ ఆగిపోయింది.

"ఎవరువారు?" అన్నాడు గురునాథరావు.

"వారిపేరు కెలిపతిరావుగారులే. పొలిటికల్ ఎక్స్పర్ట్, తుకారాం న్యూస్ ఏజన్సీ డైరక్టరు... ఔనుగాని నేను అర్జంటుగా ఓపనిమీద వచ్చాను. విను"

"నాదగ్గిర ఇంక డబ్బు లేదు. ఉన్నా ఇవ్వను."

"పోనీ వద్దులే. దేవళ్ళల్లోగా నీమనసుకరిగి నీ రైపోకపోతే ఇవ్వద్దులే. అవునుగాని, నాకొంచెం ఫోర్గా సంతకం పెట్టడం నేర్ప గలవూ" అన్నాడు తుకారాం.

"ఏంగిరాకీ, చెక్కు బుక్కు దొరికిందా?"

"ఇంకాలేదు. కేపట్టించి దారుణంగా డబ్బొచ్చేస్తోంది. న్యూస్‌సర్వీస్ పెట్టాంగదా మరి... దానికోసంఅని చెక్కుల మీద సంతకం నేర్చుకోవద్దూ. అది మంచిదర్జాగా ఎవరికీ అర్థంకాకుండా నేను మళ్ళీ ఎప్పుడూ ఒక్కలాగే పెట్టడానికి వీలుగా ఉండాలి."

"అబ్బ. ఊహూ బావుర్తికాని ఇద్దరోపోలి పోయిపడుతుల్లారా నీ పల్లకోలబాట చెవులేదు" అన్నాడు గురునాథరావు బద్ధకంగా ఆవలిస్తూ.

"పదమూడు" అంది కెలుపతిగారి అశరీర వాణి.

"అబ్బబ్బ అవి పేగులుకావు సార్" అన్నాడు, తుకారాం విసుగ్గా...

"ఎవర్రాఅదీ. ఏమిట్రా కథ... ఇట్రమ్మను."

తుకారాం కొంచెం విసుగ్గటించి, చీకట్లో వా ట్రీపి వెలుగులోకి లాగాడు.

"వీరిపేరు కెలిపతిరావుగారు. ఆవలిస్తే పేగులెక్కపెడతారు."

"ఎందుకూ? జబ్బా? హాబీనా?" అన్నాడు గురునాథరావు.

"కాదు వృత్తి. పొలిటికల్ ఎక్స్పర్ట్ దగ్గిర ఉండాల్సినవిద్య అదేగదా."

"ఆ. ఐతే ఇప్పుడు నాకు 18 పేగులున్నా




సుఖంగా ఊపిరి పీల్చుకోండి!

'సాన్ఫొరైజ్డ్' ('Sanforized') ట్రేడు మార్కుగల బట్ట యిప్పుడు విరివిగా లభిస్తోంది కనుక మీ దుస్తులు కుంగిపోయి ఊపిరి సలపక బాధపడ అవసరము లేదు. మీరు కొనే బట్టలమీద 'సాన్ఫొరైజ్డ్' అని ఉన్న లేబిలు ఉంటే ఎన్నో సార్లు ఉతికినా కూడ అవి ఎల్లప్పుడూ సరిపోయేలా ఉంటాయి.

లేబిలుమీద 'SANFORIZED' REGD TD MK
ఈ గుర్తు ఉన్నదా అని గమనించండి

అలాచేస్తే మీ దుస్తులు కొలనట్లుగా ఎన్నటికీ కుంగవు!

రిజిస్టరు చేయబడిన 'సాన్ఫొరైజ్డ్' అనే ట్రేడు మార్కునకు అధికారయుతైన క్లూయట్. పీబోడీ అండ్ కంపెనీ ఇన్కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఏ. లో సంస్థాపితము) వారిచే ప్రచురింపబడినది. ఈ కంపెని యొక్క కచ్చితమైన ప్రమాణములకు తగినట్లు కుంగకుండా ఉంటే బట్టలమీదనే 'సాన్ఫొరైజ్డ్' ట్రేడు మార్కు వేయుటకు అంగీకారము యిస్తాము.

వివరములకు: 'సాన్ఫొరైజ్డ్' సర్వీస్, 98 మెరీన్ డ్రైవ్, బొంబాయి 2

# ★ ఏకలవ్యుడు ★

ఉంటారా సార్" అన్నాడు గురునాథం సగౌరవంగా.

"ఆయనకేం బొందు. ఆయన అభిప్రాయాలు వేరులే. అసలాయనికి తెలీదు ఆ వలిస్తే కేసుల్లెక్కట్టొచ్చునని. ఎవరో చెప్పారట. ఈయన నేనూ రోమ్మ్యముకలు చూసి కేసులను కుంటాడు. ఓరేయ్... మెడమీద నిద్ర పడట్టు అలా చూడకు. నేనేదో తన్ని తిడుతున్నాననుకుంటాడు. చెప్పుడులే..." అన్నాడు తుకారం సాదాగా.

వెలిపతిరావుగారు ఎలక్షన్లో గెలిచిన వాడిలా వినమ్రభావంతో మందహాసం చేసి గురునాథరావుకి నమస్కరించాడు. "నామీద అభిమానంకొద్దీ వారలా నన్ను ఘనంగా ఎన్నిక చేస్తున్నారు. నమ్మకండి. తుకారం సర్వీసు అయిడియా ఆయనదే! కంపెనీవాడిలెండి. హిహీ" అన్నాడు.

గురునాథరావు వీధిలోకి దృష్టిసారించి ఎవరండీ అన్నాడు కూతాత్తుగా. తుకారాం చొక్కా తిరిగాడు ఉత్సాహంకొద్దీ.

రాజకీయ సాంతకుడు సాటి నాయకుడిని కూల్రదోసే ఓడుపుతో, కుతారంగా, కుస్మితంగా, మృదువుగా, గురునాథరావు తుకారాంని సమ్మంగ అవతలకి నెట్టేసి గబుక్కున తలుపువేసి గడియపెట్టి ఆవలించి కూరాం అనుకుని, మంచంమీద పడుకుని సీత గురించి వెంగెట్టుకొంటూ నిద్రపోయాడు.

## 2

కడియారం మళ్ళీ గంటలుకొడుతూ ఉండగా, వీధితలుపు చప్పుడైంది.

గురునాథరావుకి మెలకువవచ్చింది కాని, తలుపుకొట్టేది తుకారాముడే నన్న నమ్మకంతో కళ్ళుమూసుకుపడుకున్నాడు.

అందుకని వాళ్ళ నాన్నగారు లేచి వెళ్ళి తలుపుతీస్తూనే, "అరె! మీరా ఎప్పుడో రావడం" అన్నాడు.

"డిసెంబరు ఇరవయ్యో తారీఖు పొద్దున్న. నాలుగు పెళ్ళాయి సుమ్మంలో నించుని తలుపు కొడుతున్నాం" అన్నారు సుబ్బారావుగారు గంభీరంగా.

"సారీ బాబో మనిషన్నై పోయినట్టే మాటాడుతున్నారే. బావగారు." అన్నాడు రామనాథంగారు.

"ఏమిటి కథ? టక్కుమని జవాబిచ్చేశారే. ఇంక్రిమెంటుగిటూ తగిలిందా కొంపదీసి" అని ఆశ్చర్యాన్ని అభినయించారు సుబ్బారావుగారు.

"ఇంకా అలాంటి ఉత్పాతం ఏదీ సంభవించలేదు గాని, మీరు పెద్దపైజు లీడరు అయేలోగానే మాటీదర్లకి జీతాలు పెరగడం ఖాయంలెండి... కావలిస్తే రాసిస్తా" అన్నారు రామనాథంగారు ఫక ఫక నవ్వుతూ.

"అలా జరిగితే నేను మంత్రి అయిన తక్షణం అవన్నీ రద్దు చేయించేస్తాను. ఆ యింక్రిమెంట్లేవో నాచేతిమీదగానే రావాలి."

"సరే. లేదు పొమ్మనడానికి కోడలెక్కత్తి అందిట వెనకటికో అత్తగారు."

దానికి తక్కమని జవాబేం చెప్పాలో లాయరుగారికి తట్టలేదు.

రాగాలాపనలో పైస్థాయిం దాటిపోయి అక్కడేం చెయ్యాలో తోచక, దిగలేక నిలవలేక అవస్థపడే జూనియర్ గాయకుడిలా గింజుకోసాగాడు.

అంతవరకూ, మాటాడకుండా, అలా మరచెంబూ సంచీ పట్టుకుని నిలబడ్డ సీత తక్షణమే "నాన్నా నిద్దరొస్తోంది ఇంట్లోకెళ్దామా ఇంక" అంది.


"అయ్యో తాతా నీసంగతేమర్చిపోయాను నా కబుర్లూ నేనూను. పదమ్మపద తాళం తియ్యి" అన్నాడు లాయరుగారు మహా సంతోషపడి పోయి మళ్లీ లేచి.

క్లిష్టపరిస్థితులు వచ్చినప్పుడల్లా సీత ఆయన్ని ఇలాగే ఆదుకుంటుంది.

ఆయనకి కేసులు గెలవడం బొత్తిగా సరదా. కాని, గెలవడానికి కోర్టుకెళ్ళినా కేసులు దొరకవు. ఇంకందుకని వెళ్ళడమూ మానేశాడు. అందుకని ఇంట్లోనే కూతురితోనూ, ఇరుగు పొరుగులతోనూ మాటిపోటీ మాటల పోరాటాలు పెట్టుకుని, ఎదటి మనిషి నోరు మూయించినప్పుడల్లా కేసు పోయింది అని నవ్వేసి మురిసిపోయే అల్పసంతోషి. ఈ తరహా కేసులు ఆయన తరచు గెలుస్తూనే ఉంటాడు. ఓ కేది సాధారణంగా పక్కవాటాలో మేష్టరుగారి దగ్గరే. అసలు, మేష్టర్లు ఈసురోమంటూ, దిగులుగా, ఎప్పుడూ బలి కావు అంటే పిన్నార్థం అయిందన్నట్టుగా ఉండాలని ఆయన భావం. కథలు చదివి చదివి, దానిరాని ఆయన మనసులో ఖరారు చేసుకొన్నాడు. రామనాథంగారు టింగు రంగామంటూ ఉండడం, మాటకిమాట ఎదురు చెప్పగలగడం ఎలా సాధ్యమో ఆయనకి బోధ పడలేదు.

అసలు లాయరు సుబ్బారావుగారు ఆ యింట్లో అద్దెకు దిగిన కొద్దిరోజులకే, చనువు పేరిట అలుసు తీసుకుని, ప్రొద్దుటే "హలో టీచర్స్! పూర్ ట్రీచర్స్" అనేశాడు. ఆ తరవాత "మీ జీతాలు దారుణం. ఎలా బతుకుతున్నారో గాని" అన్నాడు.

"అదేనండి పెద్ద మిష్టరీ... అయితే ఒక్క విషయం గమనించారా. మాజాతికి ఈ వేళ కాకపోతే పైనెలైనా సందకొబోతే యూళ



కూడా చేతికందడం గారంటీ అండి" అన్నారు పెద్దరు రామనాథంగారు నవ్వుతూ.

దానికి తర్కీమని కాదు కదా, ఇంకో నిమిషం తిరిగినాకూడా సుబ్బారావుగారికి జవాబు తోచలేదు.

కేసుపోయింది అని రామనాథంగారు అనబోతూ ఉండగా, "నాన్నోయ్ కాఫీ" అని కేక పెట్టింది సీత వంటింట్లోంచి.

ఒక్క అంగలో వంటింట్లో పడ్డాడు సుబ్బారావుగారు హనుమయ్య అనుకోని.

"అబ్బ ఎంత వేడి. నాన్నా నీకిప్పుడు మేష్టారంటే బాగా ఒళ్లు మండుతూందికదూ" అంది సీత నవ్వుతూ.

"ఔనమ్మా. మరీ పొగరుగా మాట్లాడతాడు. అసలు మంగళే తప్పు. ఈ మధ్యతరగతి వాళ్ళకి చనువిస్తే నెత్తికెక్కిపోతారు." అన్నాడు. అంటూనే ఆయనకి బ్రహ్మాండమైన ఊహపోయింది. కూతురి మాటలు సాంతం వినకుండానే, మళ్ళీ ఉమ్మడి హాల్లోకి వెళ్ళాడు.

"అప్పుడే కాఫీ తాగేశారండీ!" అన్నారు రామనాథంగారు. ఆయన కొత్తలో కొన్నాళ్లు లాయరుగారి దొంగదెబ్బలు తెలిసినా సహిస్తూ వచ్చాడు గాని ఆయన తనని సాక్ష్యంకింద జమకడుతూన్నట్టు పసిగట్టి, కొట్లాటలా పుంజుకొన్నాడు.

"ఏమి కాఫీలేనండి దంపుడు కర్మ. పోమితి చెప్పినట్టు, మనందరికీ తాహతు మించిన గుణాలు అబ్బాయి." అన్నాడు సుబ్బారావుగారు.

"కాఫీకే అలాఅంటే ఎలాగండి. ఆ మాత్రం తాహతూ లేదనుకుంటే ఈ తాపత్రయాలెందుకట."

"దొరికింది ఛాన్సు" అనుకున్నాడు సుబ్బారావుగారు. అనుకుని దాడికి ఉపక్రమించాడు.

"ఏమిటండి సార్. మన తాహతు. ఏమిటంట. అసలు మన తలిదండ్రులకి పొగ త్రాటున కొంత దూరదృష్టి ఉండబట్టి ఏదో నాలుగక్షరమ్ముక్కలు చెప్పించారు. సరిపోయింది; ఇవాళ కాఫీలు తాగుతున్నాం. లేకపోతే ఈనాడు మనం జట్కాబండి తోలుకు బతకాల్సిన వాళ్లమేగా... అహ! సంగతి చెబుతున్నా. ఔనంటారా కాదంటారా" అన్నారు సుబ్బారావుగారు ధాటీగా. దెబ్బకి వచ్చాడు అనుకున్నాడాయన పుల్లరాడి ఆనందంతో.

"ఖచ్చితంగా కాదంటానండి. మీ వాళ్ల సంగతేమో నాకు తెలీదుగాని, మా పెద్దలకి దూరదృష్టి లేకపోవడం ఎన్నడూ జరగదు. ఒక వేళ వాళ్ళకి అదృష్టి లేక, నేనివాళ జట్కా తోలుకో వలసి వచ్చినా అందుకేం దిగులు పడను. ఝాంమని జట్కా తోలుకు బతుకుతాను. ఔనంటారా కాదంటారా" అన్నారు రామనాథంగారు.

"నాన్నోయ్! కాఫీ చల్లారి పోతోంది. తొరగారా" అంది తలుపువారగా ఉన్న సీత.

"వచ్చే వచ్చే వచ్చే" అని పరిగెత్తుకెళ్ళిపోయాడు జవాబు తోచని సుబ్బారావుగారు—

* * *

"నువ్వు గొప్ప రాజకీయనాయకుడివీ, పెద్ద మినిష్టరువీ అవబోతున్నావు" అని అన్నాడు ఓ జ్యోతిష్కుడు (ముందుగా తెచ్చి ఉంచుకున్న) ఢంకా మీద దెబ్బకొట్టి చెప్పేవరకూ ఆయన తోలుకోలేదు. ఆ తరవాత దినపత్రిక కొనిచదివేసేవరకూ ఊరుకోలేదు. చదివేశాక అంతకన్న ఊరుకోలేదు. రామనాథంగారిని ఊదరగొట్టేశాడు.

"పేపరు చదవడం చాలా అవసరమండీ" అన్నాడు ఆయన్ని మరమ్మత్తు చేసే సత్సంకల్పంతో.

"మీ కిందటి దిగినప్పటి నించి ఆ ముక్క నేను చెబుతూ వచ్చాను కదా ఇన్నాళ్ళకి గుర్తించారన్నమాట" అన్నారు రామనాథం గారు నవ్వుతూ.

సుబ్బారావుగారు చిక్కుమొహం పెట్టబోతూ ఉండగా "నాన్నా ఒక్కసారిలా రా" అని గావుకేక పెట్టింది సీత.

"నా తల్లే. మా ఇందిరే." అని మురిసిపోతూ పారిపోయారు సుబ్బారావుగారు.

"ఏవండోయ్ బావగారూ కేసుపోయిందనుకొండిగాని, ఇందిరెవరూ? మీ పిల్ల పేరు సీత గాదూ" అన్నారు రామనాథంగారు.

సుబ్బారావుగారు జవహర్ లాల్ నెహ్రూ అంత ఎత్తుసాగి, అక్కడించి రామనాథంగారిని "క్రేన్ పాట్ ఫ్యూ"లో చూసి, మందహాసం చేసి, మాట్లాడకుండా వెళ్ళిపోయారు; తరువాయికథ తెరమీద చూడండన్న తరహాలో.

నిజానికాయన అంతవాడూ కావడం ఖరారని. ఢంకా పట్టుకొచ్చిన జ్యోతిష్కుడు దానిమీద అదేపనిగా బాదుతూ చెప్పాడు.

పోలికలుకూడా బోలెడున్నాయన్నాడు. జవహర్ లాల్ కి తోడు నీడ కుమార్తె ఇందిర ఒకతే. సుబ్బారావుగారికి? సీత... కేవలం అదొక్కటే కారణంగా, ఈయన అమాంతం రేప్రొద్దుటే ప్రైమినిష్టరు అయిపోక పోయినప్పటికీ ముందస్తుగా చిన్న మినిష్టరు-రాష్ట్రంలో అవుతాడుట. అలా అవాలని ఆయన చెప్పాడు.

(౩౪-వ పేజీ చూడండి)



నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది. మేహము, నిస్త్రాణ, విస్మృతువగైరా హరించి. బలము రక్తవృద్ధి కల్గించును. 20రో, దబ్బి రు. 3-4-0. పోస్టేజి రు.1-0-0.
ఎ. వి. ఎ. అండ్ కో, (ఆయుర్వేద సమాజం)
పెందేవి (పోస్టు) — నెల్లూరుజిల్లా.

కలవరపడు స్త్రీలకు

"కుమారి" మాత్రలు మరువకండి. మీ ఆరోగ్యం రక్షించును. చింతఅనవసరం.
సెట్ (సాదా) రు. 3/-
(స్పెషల్) రు. 5/-
(ఎక్స్ట్రా స్పెషల్) 8/-
పోస్టేజీప్యాకింగు ప్రత్యేకం
Mrs. P. Devee, F.D.S. (AP) Calcutta-40.
స్టాకిస్టు: Indo Medical supplies
No. 3 Paultappan st, Seven wells
Madras - 1.

అతిమూత్రవ్యాధి నెమ్మదించును
మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్రవ్యాధి (DIABETES) అంటారు. ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలువెడలటము, మొదలైనవి. వీనస్ ఛారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనవేల మంది మృత్యుముఖమునుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గింది. అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది. మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పథ్యంలేదు. ఇన్ జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.
50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు.
ప్యాకింగు పోస్టేజి ఉచితము.
Venus Research Laboratory(A,P,W)
P. O. Box No. 587, Calcutta.

# ★ ఏకలవ్యుడు ★

(17-వ పేజీ తరువాయి)

"ఎక్కడో అక్కడ ఎలాగో అలా ఓసారి మినిష్టరు అయి ఊరుకోండి, ఇంక ఫరవాలేదు. విన్నా ఎ మినిష్టర్ —" అని జ్యోతిష్కుడు అనే సరికి.

"ఆల్వేజ్ ఎ మినిష్టర్" అని సుబ్బారావు గారు అందుకున్నారు తక్షణమే.

సుశిక్షితుడైన జ్యోతిష్కుడి శిష్యుడు, ఆ కాలంలో తుమ్మాడు.

సుబ్బారావు గారే తక్షణం జయం అన్నారు.

"మీరు ఇవాళ్టినించీ పేపరుకి చందా కట్టేసి రాజకీయాల గుట్టూ మట్టూ ఆకట్టు కోండి. ఈలోగా, అంతర్జాతీయ సమస్యలూ—ప్రపంచశాంతిలాంటివి తేలికైనవి నాలుగైదు ఏరుకుని వాటి పరిష్కారానికి ప్లానులు ఆలోచించండి" అని నూరిపోసి, నూరు తీసుకు చక్కాపోయాడు జ్యోతిష్కుడు.

సుబ్బారావుగారు సమస్యల జాబితా ఒకటి తయారు చేసి అట్టే పెట్టుకొని ఓ రోజు బాగున్నాకు హైదరాబాద్ బయల్దేరారు.

"అన్నట్టు చెప్పారూ మీ జీతాలు పెంచే సమస్య ఓటుందిగదూ అక్కడి కెళ్ళాక చూస్తాలెండి" అన్నారు ఉద్ధరించే ఏర్పాటులో దర్జాగా.

"చిత్తం. మా సమస్య హైదరాబాద్ లో లేదండి. ఇందంబత్తే, మేష్టర్ల ఇళ్ళల్లో ఉంటోంది. ఏదో తిర్మానంగట్రా చేస్తున్నాం లెండి" అన్నారు రామనాథం గారు నవ్వుతూ.

"అమ్మమ్మమ్మ అలాటి పిచ్చిపను లేం తొందరపడి చెయ్యకండి. వాళ్లు పుసుకుని లేచిపోతారు. ఏదో నాలాటివాడిల్లి నిద్రపోతే గట్టిగా కనుక్కోవాలిగాని...కనుక్కోవడం ఏముంది మినిష్టరయి అవుతూనే....."

"ఎంతమాట. ఎంతమంది మినిష్టర్లు కాండే, మా కష్టాలు గట్టెక్కాయి. మా సంఘంలో చెబుతాలెండి. సుబ్బారావుగారు మంత్రి అయేదాకా మా జీతాలు పెంచద్దు వీలైతే తగ్గించండి అన్న తీర్మానం చేస్తాం. మీ ముద్దు చెల్లుగాక. శుభం. వెళ్ళిరండి."

"మళ్ళీ ఇప్పట్లో రావడం పడదేమోనండి. అట్నించటా ఢిల్లీ వెళ్ళొచ్చు. పేపర్లో చూస్తారుగా. నా భోగట్టా తెలుస్తూనే ఉంటుంది".

"ఏమిటీ! మీరు పేపరుకూడా పెట్టేస్తున్నారన్నమాట భేష్" అన్నారు రామనాథం గారు.

రైలు ఓ మైలుదూరం వెళ్లాక, రామనాథం గారి మాటల్లో హేళన బోధపడింది సుబ్బారావు గారికి.

"హారినీ! ... ఇందుకే నాకు మంట' చూస్తాగా మీ జీతాలెలా పెరుగుతాయో" అన్నాడు కిటికీలోంచి బయటకు చూస్తూ...

* * *

.. దేశసేవ చేసితీరతానని సుబ్బారావుగారు ఎంత పట్టుపట్టినా కుదిరిందికాదు. కావలిస్తే దేశమధ్యంలోనే ఉండి కావల్సినంత సేవ చెయ్యండిగాని, ఇక్కణ్ణించి చెయ్యడానికి వీలుపడదని చెప్పారు అక్కడివారు. ఉన్న మినిష్టర్లకే ఇళ్లు దొరక్క ఇబ్బంది పడుతున్నారన్నారొకాయన.

"ఆ. దాంకేముందండి. మనం ఇక్కడ ఉంటామా పెడతామా. ఊహూ టూరుచేస్తూ ఉండడమేగా. ఊళ్లో ఉన్న రెండ్రోజులూ కావలిస్తే హోటేల్లో ఉంటాంలెండి" అని చూశారు సుబ్బారావు గారు.

"నీకు మరీ మతిపోతోంది నాన్నా. వాళ్లంతా వేళాకోళంచేస్తున్నారు. అదిగాక ఎలక్షన్లలో గెలిస్తేగాని మినిష్టరు గిరీ ఇవ్వరు" అంది సీత.

అమ్మడూ నీకు తెలీదూరుకో అని కోప్పడ్డాడు సుబ్బారావుగారు.

అలా ఎలక్షనుకి నిలబడనివాళ్ళని ఇదివరకు నామినేటెడ్ మినిష్టర్లుగా నిలబెట్టిన సందర్భాలూ వివరాలూ ఆయన కంఠతా పట్టాడు. అవన్నీ కలసిరాకపోతే, చివరకి ఎలక్షనుకి నిలబడతాను అన్నాడు.

దర్జాగానిలబడండి. అన్నారుగాని దగ్గర్లో ఎలక్షన్లు ఏమీ లేవాయె.

చివరకి విసుగెత్తి దేశసేవని బిచాణా వాయిదా వేసుకొని తిరుగుటపాలో ఇంటికొచ్చేశాడు సుబ్బారావు గారు సుతాపమేతుడై.

* * *

"పోనీ కనీసం డిప్యూటీ దేశసేవ చేస్తానన్నా కుదరలేదా...ఆర్నెల్లుట్రెయినింగిచ్చినా చాలదన్నారూ" అన్నాడు రామనాథం గారు మర్నాడు ఉదయం సానుభూతినభినయిస్తూ.

"ఆర్నెల్లు కాదు ఆరు ఘడియలుకూడా—" అంటూ హఠాత్తుగా ఆగిపోయాడు సుబ్బారావుగారు. మొన్నరోజులనాడు తను దేశసేవకోసం హైద్రాబాద్ వెళ్తున్నప్పుడు రామనాథం గారు హేళనచేశాడన్న విషయం చటుక్కునజ్ఞాపకం అందుకనికోపం,వచ్చాయి.

"ఇదుగో ఏమండోయ్, మీ రేమనుకుంటున్నారో ఏమిటోగాని మా పిల్లదాన్ని మీ గురునాథానికి ధర్తే ఇవ్వను. ఆఁ" అన్నాడు.

"మేం ఎప్పుడూ అడిగినట్టు గుర్తులేదే" అని తనుమనుకోకుండా జవాబు విసిరిన రామనాథం గారు క్షణంతరవాత నాలిక్కొరుక్కున్నాడు ఎంతపనైపోయింది అని. సుబ్బారావుగారి మనసులో ఇలాంటి సదభిప్రాయం ఉన్నట్టు ఆయన కలలోకూడా అనుకోలేదు. గురునాథరావు సీతవంక గుచ్చి గుచ్చి చూడ్డం గమనించిన సమయాలలో మటుకు ఆయనకి రెండుమూడుసార్లు ఆ ఊహ తోచింది. సుబ్బారావుగారికి మనసులో అలాంటి సంకల్పం ఉందన్నమాట. ఇపుడాయన కోపంలో ఇంతచక్కగా దాన్ని ప్రకటించాడు. "ఏం లాభం."

అప్పటికే, అవతలి గదిలోంచి ఈ సంభాషణ వింటున్న గురునాథరావుగుండె గుభేలు మంది. అని ఓసారి ఆగింది. ఆ తరవాత పని చెయ్యడమో ఆగిపోవడమో తేల్చుకోలేక తటపటాయించింది.

'ఏల ప్రతుకేల', అనే విషాదగీతం పాడవచ్చునని యాజమానికి తోచింపింది. కాని గురునాథరావుకి అలాటి పిచ్చి వేషాలు గిట్టవు.

## 3

అనుకోకుండా పెద్దాడుకున్న సరసం కాస్తా ఇలా వికటించింది. ఆ దెబ్బతిన్న పిన్నలు.

సుబ్బారావుగారు తిక్కకోపంకొద్దీ గబగబా వాకబుచేసేసి, మునిసిపల్ చైర్మన్ అయితీరాలనుకుంటున్న ఒకానొక గణపతిరావు గారినివరించి,వారికుమారుడికి సీతనివ్వ నిశ్చయించారు. అంతకుముందింకో ఇంజనీరు వినాయక రావు గార్ని చూసి ముచ్చటపడి సంబంధం ఖాయపరచబోయారు గాని, వారికి కుమారులు లేనివైనం ఆఖరుక్షణంలో తెలిసి విరమించారు.

తెలుగుసినిమా కథ చివరిభాగంలాగా, ఆయన ప్రయత్నాలూ, నిర్ణయాలూ, కార్యాలూ హడావుడిగా జరిగిపోయాయి. వారూ వీరూ మాటుకున్నారు. ముహూర్తాలూ పెట్టేసుకున్నారు.

ఇలాంటివి గురునాథరావు ఖాతరుచెయ్యడు గాని, సీతపద్ధతి చూడడంతో అతనికి మతిపోయింది. చూడవచ్చిన పెళ్ళికొడుకు లందరికీ వంకలుపెట్టి వచ్చినదారినే పంపించేస్తుందనీ, ఈలోగా తను బియ్యే పాసై ఉద్యోగం సంపాదించి పెళ్లికి సిద్ధం కావచ్చునని అతని ఆశ.

కాని సీత అలాటి పనేం చెయ్యలేదు. ఔను అనలేదు, కాదు అనలేదు.

అక్కడితో గురునాథరావుకి సీత మీద ఆశ, జీవితంమీద ఆసక్తి తగ్గిపోయాయి. అశక్తుడి క్రోధం, దాని తరువాయి వ్యాధి అయిన దుఃఖం పెల్లుబికాయి...

...ఆ తరవాత ఊళ్ళో పెద్దల తలకాయలమీద కనబడని రాళ్ళు వర్షించాయి. ఏమిటిది! అని వాళ్లు ఆశ్చర్యపడ్డారు గాని,

★

[మిగతా వైనాడం]



# ఏకలవ్యుడు

## ముళ్లపూడి వెంకట రమణ

[గతసంచిక తరువాయి]

"ఓ ప్రేమకథా! నీదారి సదా అస్తవ్యస్తంగానే సాగిందిగదా. వెనకటికి లైలా మజ్నూ. దరిమిలానో అవెనకో రోమియో జూలియట్. ఇప్పుడు సీతా నేనూ.. నాన్నలూ మామయ్యలూ, సంఘం దగ్గరసరి గోడలూ ప్రేమికులని ఎంతో బాధ పెడుతున్నాయి గదా!" అంటూ గురునాథరావు క్షోభిత హృదయం విసరిన శాపనార్థాంతరన్యాసాలే అలా రాళ్ళయి నెత్తిన పడుతున్నాయని వాళ్లు పసిగట్టలేకపోయారు. ఒకరిద్దరికి తెలిసినా, 'ఆ ముక్క పైకి అంటే లాయరు సుబ్బారావుగారికి కోపం వస్తుంది బాగుండద'ని, నోరు మూసుకుకూర్చున్నారు.

అలా కోపంగా శాపనార్థాలు గుప్పించడం అయిపోయిన తరువాత గురునాథరావుకి దుఃఖం, ఈ లోకంలో తక్షణం తన జీవితం 'అభావం' అయిపోవాలన్న సంకల్పం మరింత ఎక్కువ అయ్యాయి. ఈ స్థితిలో ఒంటరిగా ఉండటం మంచిది కాదని తోచి, మర్నాడు ప్రొద్దుటే లేచి, తుకారాముణ్ణి వెతుక్కుంటూ బయల్దేరాడు. తుకారాం ఇప్పుడు రోడ్ల వెంట తిరగటం లేదనీ, తుకారాం న్యూస్ సర్వీస్ ఆఫీస్‌లోనే కూర్చుంటున్నాడనీ తెలిసింది.

వెళ్ళగానే జెలిపతిరావు ఎదురయ్యాడు.

"హలో గుడ్ మార్నింగ్. మీరు ఆత్మహత్య చేసుకోవాలనుకుంటున్నారు గదూ. రైటే. నాకూడా మార్గాంతరం తోచలేదు. కోసివ్వండి. విషయాలు. మంచి హెడ్డింగు పెట్టి మెడ్రాసు పంపిస్తాను. "ప్రముఖ ప్రేమికుడి ప్రపంచాంతర ప్రయాణం" అని." అన్నాడు జెలిపతిరావు.

గురునాథరావుకి చిరాకేసింది.

"నీ జెలిపతీ మండ" అని విసుక్కున్నాడు.

"మరేంటి నా పేరే జెలిపతిరావు. ఆ వేళ రాత్రి వచ్చింది నేనేనండి...అరె అలా కోపంగా చూస్తారేం? కొడతారా ఏమిటి కొంపతీసి" అంటూ అర్జెంటుగా పక్క గదిలోకెళ్లి తలుపేసుకున్నాడు జెలిపతిరావు.

* * *

గురునాథరావు విచారంగా ఇంటికెళ్లి తన డైరీతీసి సీతకథను చదువుకుంటూ కూర్చున్నాడు. క్రితంరోజు సాయంత్రంవరకూ జరిగిన సంఘటనలన్నీ చదివి ఆగాడు.

ఈ కథని ఎవరైనా సినిమా తీస్తే ఈ ఘట్టంలో హీరో చేత ఒకసారి నిట్టూర్పించి, డ్యూయెట్ మొదలెట్టించి, తొలి చరణం కాగానే, పక్కవాటాలో ఉండే హీరోయిన్ దగ్గిరికి కెమెరాని పాన్ చేయిస్తారు. ఇక్కడొచ్చే చిక్కేమిటంటే సీతకి పాట రాదు. అయితే పాన్ చేసిన కెమెరాని కొంచెం అసంబా జరిపితే అక్కడ, మంత్రి పదవి లభించలేదని మథనపడుతున్న లాయరు సుబ్బారావుగారు దొరుకుతారు. ఆయనా మంత్రిగిరీ తప్ప మరోటి గిట్టని ఏకలవ్యుడే కాబట్టి ఈ ఘట్టంలో ఈ ఏకలవ్యద్వయం మీద డ్యూయెట్ చిత్రించవచ్చును.

సరే బరువుగా నిట్టూర్చబోయాడు గురునాథం. కాని ఆ పనిని అరక్షణంలో ఇంకెవరో చేసిపెట్టారు.

"ఆశ్చర్యపడకు నేనే నేనే" అన్నాడు తుకారాం. (డ్యూయెట్ ఛాన్స్ పోయె)

"దానికి ఓపిక లేదు." అన్నాడు గురునాథరావు. వెనక్కి తిరిగి చూడకుండానే.

"మరేం ఫరవాలేదు అదే వస్తుంది. సీతకి గణపతిరాయుడుగారి సంబంధం ఖరారైనందువల్ల, నీకా పిల్ల లభించడం కల్ల. గారంటీ ఇస్తున్నాను... నేను తుకారాం న్యూస్ సర్వీస్ మానేసి తుకారాం గారంటీ సర్వీసు పెట్టానులే." అన్నాడు తుకారాం నవ్వుతూ.

మతిపోయి ఏడుస్తున్నవాడికి, శ్రుతిమించి మరీ కానిమ్మని యతిప్రాసాదియుతమైన వాక్యంలో సలహాలివ్వటం, చూచేవాళ్ళకు సరదాగా ఉంటుందిగాని, ఆ స్థితిలో ఉన్న గురునాథరావులకు కాదు. అందుకని అతనికి కోపం వచ్చింది. జుట్టు పీకేసుకోబోయి, అంతపనీ చేశాడు. నెప్పెట్టింది. పైగా క్రాపింగు రేగిపోయింది.

"చూశావా తొందరపాటువలన కల్గు నష్టములు? ఇప్పుడు మళ్ళీ పాపిడతీయ్యాడేం

"అరగంట పని" అన్నాడు తుకారాం బిక్క ముహం పెట్టి నవ్వడానికి ప్రయత్నిస్తూ.

"కాదు. ఐదునిముషాల పని." అని గురునాథరావు చివాలునలేచి చరచర సెలూను కెళ్లి తిక్క కోపంలో గుండు చేయించుకొచ్చేశాడు.

రాగానే రామనాథంగారూ, ఆయన భార్యా కూడా మండిపడ్డారు. గురునాథం గుండు చూసి. "మేం ఇద్దరం పోయామనుకున్నావా" అన్నారు.

గురునాథం దిగాలుపడిపోయాడు. ఆ కోవడం పోవడం అలాగే మంచిదారిన పడిపోయి దారుణమైన శ్రద్ధతో పుస్తకాలు చదివెయ్యడం మొదలెట్టాడు. కొద్దిరోజుల్లోనే క్లాసులో వెనక బెంచీల వాళ్ళంతా అతన్ని వేశేసి ముందరికి నెట్టేశారు. అందరు అలా తరిమికొట్టేసరికి గురునాథం చివరికి ముందు బెంచీల మంచి విద్యార్థుల్లో కలిసిపోయి వాళ్ళని మించిపోయాడు. "ప్రతి టెస్టులోను అతనే ఫస్టు" అని అందరూ ముక్కున వేలేసుకు చెప్పుకోసాగారు.

'ఓడలు బండ్లవును' అని చెప్పుకు వాపోయారు వెనక బెంచీలవాళ్లు.

లెక్చరర్లంతా కలిసి, గ్రీవాలు కలవకపోయినా కొన్ని అటూ ఇటూగా ముక్కంఠంతోనే "బ్రిలియంట్ స్టూడెంట్" (అనగా ప్రకాశించే విద్యార్థి) అనేశారు పుసుక్కున.

ఇంకేముంది. అక్కడితో గురునాథరావు ఊహూ ప్రకాశించిపోవడం మొదలెట్టాడు. అతని గురించి కట్టుకథలు ప్రచారంలో కొచ్చాయి.

"...వాళ్లింట్లో రాత్రిళ్ళు దీపాలు వెలిగించడం మానేశారట తెలుసా...అతను చీకట్లో పుస్తకం చదివెయ్యగలడట మామూలుగా...మరి ఆ ముఖద్యుతి అంతా అందుమీదే పడుతుంది గదా...అని చెప్పుకొన్నారు కథలు కొందరు.

తుకారాం ఒక కథ అల్లేశాడు. "ఒకరోజు రాత్రి ఓ కుర్రాడు లైటు లేకుండా సైకిలు తొక్కడం పోలీసు చూశాడు. వాణ్ణి


ఆంధ్రప్రదేశ్ అంతటా క్రిక్కిరిసిన థియేటర్లలో ప్రదర్శించబడుచున్నది.



ఆపి అడిగేలోగా ఆ వీధి అంతా కళ్ళు మిరుమిట్లు గొలిపే కాంతితో నిండిపోయింది. పోలీసువాడు ఇది పగలు కాబోలు అనుకుని, వాలిక్కురచుకొని వెళ్ళిపోయాడు. కాని అంతలోనే మళ్లీ చీకట్లు కమ్మాయి కారణం ?

గురునాథరావు ఆ రాత్రి ఇంటికెళ్తూ ఆ వీధిలోంచి ఓ సందులోకి మళ్ళెను. ఆ కాస్సేపూ అతని కాంతితో ఆ రాత్రి పట్టపగలన్న భ్రమ కలిగించెను......

* * *

ఇలా విపరీతమైన ఉపాఖ్యానాలతో గురునాథరావు ప్రఖ్యాతి విస్తరించింది. అక్కడినించి ఆడపిల్లల్ని కనుక్కున్న తల్లిదండ్రులు తమపిల్లనంటే తమ పిల్లని చేసుకోమంటూ గురునాథం తండ్రిని బ్రతిమాలసాగారు. కట్నాలు ఎంతైనా ఇస్తామన్నారు.

కాని గురునాథరావు ఏ ఒక్క పిల్లని కన్నెత్తి చూడలేదు. పన్నెత్తి పలకరించలేదు. అక్కడితో అతని గిరాకీ మరింత పెరిగింది. అంతా ఆశ్చర్యపడిపోయారు. ఎంత ప్రేమేనా మరీ ఇంత ప్రేమా అని విస్తుపోయారు గురునాథరావు "ఏకలవ్యు"డని తెలిసినవాళ్ళు.

తుకారాం ఓరోజు పొంగుస్నే గారంటే సర్వీసులో "పెళ్ళిళ్ళ బ్యూరో" శాఖ పెట్టానన్నాడు. అని, పదిమంది ఫోటోలు పట్టుకొచ్చేసి చూపించాడు

"అబ్బీ ! ఈ పిల్లని చూడు. ఇంజనీరు. ఆస్తి: పదెకరాలు, మేడ, కారు. ఈ బొమ్మ చూడు: గవర్నమెంటు సర్జను. రెండు కార్లు. పోనీ ఇది చూడు. పెద్ద బిజినెస్ మాను. ఏకబిగిని పదిమంది ఆడపిల్లలికి పెళ్ళిచేసేటంత ఆస్తి, ఇద్దరే కూతుర్లూ ఉన్నారు. ఇది రెండోది."

గురునాథం విసుక్కున్నాడు. "ఇంజనీర్లనీ డాక్టర్లనీ నే నెక్కడ చేసుకోనురా. బియ్యే కూడా కాను అయినా కాపోయినా సీతని తప్ప ఇంకోళ్ళని చేసుకోను" అన్నాడు.

తుకారాం జాలిపడ్డాడు. "ఇంజనీరూ డాక్టరూ చేస్తున్నది అమ్మాయిలు కాదు. వాళ్ళనాన్నలు. వాళ్ళ ప్రభవైనం చెబుతున్నా అదేముఖ్యం అనుకున్నా ఒకొక్కడూ డజనేసి అల్లుళ్ళకి జోడొందల ఉద్యోగాలిప్పించగలడు. ఇగో ఈ చివరిబిజినేస్ ఆయన్ని, అదే ఆయన కూతుర్ని చేసుకుంటే, ఇంకో లాభం ఉంది. లావుపాటి బావమరిది దొరుకుతాడు. ఎవర్నైనా తన్ని రమ్మంటే ఇట్టే చితగ్గొట్టి చక్కావస్తాడు,"

"గెటౌట్" అన్నాడు గురునాథం.

"దానికేం మా భాగ్యం కాని, ఈ బొమ్మలు గల పన్నెండుమంది పెద్దలికీ కూడా మా తుకారాంగారంటీ సర్వీసువారు గారంటీలు రాసిచ్చేశారుగదా. తప్పక నిన్నొప్పించగలమని ఇందులో ఏ ఒక్కర్ని నువ్వు కాదన్నా సరే. మా ఆఫీసుకి పేరుపోతుంది"

"ఘురాక్" అన్నాడు గురునాథం ఉక్రోషంతో.

"అయితే నీ ఈ విషాదగాథ ఎన్నాళ్లు సాగేట్టు," అన్నాడు తుకారాం చిన్నబుచ్చుకుని.

గురునాథరావు కోపం దిగమింగి కపం మీద చిరునవ్వు ప్రచురించాడు. "శిష్యా ఇద్ది అనంతం" అంటూ.

"నాన్సెన్స్ వల్లకాదు. నీ కథకి చప్పున ఫులిస్టాపు పెట్టించేసి, అదికాస్తా రాసేసి, దాంతో తుకారాం స్టోరీ సిండికేటు ప్రారంభిస్తాం కాసుకో" అని చక్కాపోయాడు తుకారాం.

* * *

గురునాథరావు తండ్రి రామనాథంగారికి ఒళ్లు మండిపోయింది కొడుకు వరస చూసి. ఏదో ఓ సంబంధం ఖాయపరిచి తీరాల్సిందే అన్నాడు కారాలు నూరుతూ.

గురునాథరావు అప్పటికి పిల్లి అయిపోయి తనగదిలోకెళ్లి, తల్లిద్వారా తండ్రికి మెల్లిగా తన ఊహ చెప్పించాడు.

"కల్ల" అన్నారు రామనాథం గారు గంభీరంగా కిటికీ అవతలికి చూస్తూ.

"అదే బావుందండీ! ఇదేం సినిమా అనుకున్నారుటండీ అలా ఒక్క ముక్కలో తేల్చేసి అలాగే చూస్తారు? నూరేళ్ళబతుకు. కుర్రవెధవ భయపడుతున్నాడు! పిల్చి కనుక్కోండి సరిగ్గా" అందావిడ.

పిల్చి కనుక్కున్నాడు రామనాథంగారు. సిగ్గుపడుతూ 'ఔను' అన్నాడు గురునాథం.

మరి సీతకి ఇష్టమేనా? అన్నాడు తండ్రి.

గురునాథం చాలాసేపు జవాబివ్వలేదు. ఆనక తల్లివంక చూసి, తల వంచుకుని, 'తెలీదు' అన్నాడు మెల్లిగా.

రామనాథంగారు పగలబడి నవ్వారు. "ఏమి ప్రయోజకుడివిరా నా తండ్రీ" అంటూ.

"నా వెర్రినాన్నా ఎలా బతుకుతావురా నోట నాలుక లేనివాడివి!" అని ఊహలు ఇద్దైపోయింది వాళ్ళమ్మ.

"అదే ఆ సీతే తనను పీడికే. ఇన్నాళ్లు ఆ తిక్కముండాతండ్రిని పెంచుకొస్తోంది గదా ఇంక ఈ వెర్రిబాగుల మొగుణ్ని కూడా సాకుతుంది. ఆ సుబ్బారావుగారు ఏమంటాడో చూడాలి మరి"

"సీత కిష్టమేలెండి ఒకటి రెండుసార్లు కదలేసి చూశాను" అందాయన భార్య.

గురునాథం బుర్ర గిర్రున తిరిగిపోయింది. సిగ్గుపడుతూ గదిలోకి పరుగెత్తి "హాయి గాహో" అనే పాట పాడబోయి, వరస కుదరక మానేశాడు.

"జడ్డి వెధవ" అన్నాడు రామనాథంగారు నవ్వుకుంటూ.

* * *


ఆయన బళ్ళోకెళ్ళబోతూ ఉండగా తుకారాం రివ్వున పరిగెత్తుకొచ్చాడు.

"నమస్కారం అండి. నా పేరు తుకారాం. నేను గురువుల ఫ్రెండుని" అన్నాడు వినయంగా.

"గురువు లెవడోయ్" అన్నాడు రామనాథంగారు చిరాగ్గా.

"అదే మీ అబ్బాయండి. ఏమాన్ గురునాథం"

"ఏమిటో మీ మా కూనూను. ఏం చదు



# ★ ఏకలవ్యుడు ★

తుకున్నావు నువ్వు. ఒక్క వాక్యం సరిగ్గా మాట్లాడలేక పోతున్నావు. ఏం సంగతి" అన్నాడు రామనాథంగారు.

"మీరు కొంచెం గణపతిరావుగారింటికి రావాలండి. అక్కడ మీ సుబ్బారావుగారూ గణపతిగారూ పోట్లాడుకుంటున్నారు. మిమ్మల్ని కేకేసుకు రమ్మన్నారండి...! అసలేమిటంటే—"

రామనాథంగారు సరాసరి గణపతిగారింటికి చరచర వెళ్ళాడు. తుకారాం వెనకాలే వెళ్ళాడు.

"ఊఁ ఏమిటి దెబ్బలాట." అన్నాడు రామనాథంగారు దారిలో.

"మరి వరసన్నగారొచ్చారు గదండీ మెడ్రాసునుంచీ—"

"ఆయనెవరు?"

"ఆయనా డోళ్లవ్రతు డనుకుంటానండి"

"ఏమిటి? డోళ్లా?"

"మరేండి. డోళ్ళు. పెళ్ళికి వాయిస్తారూ, అవి. ఆయన అస్తమానం డొక్క చీల్చి డోలుకడతా నంటాడుగా. అలా చేస్తాట్టలెండి నిజంగానే. అలాని చెప్పాడు ఆయనే. మరిఅలా కట్టినడోళ్ళు అమ్ముకుంటాడని నా అభిప్రాయం."

"నీ అభిప్రాయా లొదిలేసి సంగతి చెప్పవోయ్" అన్నారు రామనాథంగారు.

"అదేమిటండి, నాకూ రాజకీయాలు తెలుసు. నేనూ పొలిటికల్ వాణ్ణే"

"అందుకే...సర్లే తరవాత?"

## 5

తరవాతే కథ అడ్డంతిరిగింది. వరసన్నగారొచ్చేవరకూ గణపతిరావుగారూ, సుబ్బారావుగారూ ఇల సాటిలేని నేస్తాల్లా మునిసిపల్ ఎలక్షనుకు సన్నాహాలు చేస్తున్నారు. చైర్మను గిరీకి పోటీచేస్తున్న రెండో ఆసామి కట్టుదిట్టంగా 'ధన్వర్ధారి'యై ఎన్నికల సమరరంగంలో దిగాడని తెలిసి గణపతిరావుగారు కొస్త బెదిరారు. ఎందుకేనా మంచిదని మెడ్రాసునుంచి వరసన్నగారిని పిలిపించారు. ఆయన అసెంబ్లీకిపోటీ చేసి ఓడిన వ్యక్తి. గెలిచిఉంటే మినిష్టరైపోయేవాడే. అందుకని- ఆయన చెబితే జనం వింటారని గణపతిగారు ఆశపడి రమ్మన్నారు.

తీరా వరసన్నగారొచ్చాక ఆయనతో సుబ్బారావుగారికి జోస్తీ 'ఎక్కువై'పోయింది.

ఆ వరసన్నగారు అవబోయిన మినిష్టరు; తనేమో అవబోయే మినిష్టరు. ఎలాగేనా ఇద్దరూ ఒక ఫాయావాళ్లవుతారు. ఆమాక్క వరస్నగారే అన్నాడు.

సుబ్బారావుగారు పొంగిపోయాడు.

ఈ 'మినిష్టర్ల' సరసాలకి గణపతిరావు రావు తట్టుకో లేకపోతున్నాడు.

బియ్యే పరీక్ష తప్పినవాడి దృష్టిలో స్కూలుఫైనలు పరీక్ష అంత లోకువగా కనబడింది వరసన్నగారికి మునిసిపల్ ఎలక్షను.

"ఇదీ ఓ ఎన్నికేనా. ఈపాటిదానికి సాయాలూ ప్రచారాలూ ఎందుకూ. నేనో చిన్న చీటీ రాస్తాను దాన్ని అచ్చుకొట్టించి పంచి పెట్టిస్తేచాలు" అన్నాడాయన.

మరే ఇంతోటి ఎలక్షనుకీ అంత కన్న ఖర్చుదండుగ అన్నాడు సుబ్బారావుగారు హుషారుగా.

గణపతిగారికి ఒళ్లు మండిపోయింది. "ఏమిటండీ మీ హేళన ఒక్కలా. నిన్నటినుంచి మిడిసిపడిపోతున్నారు. చావఉంటే గెలవండి చూద్దాం. లోకువగా మాటాడినట్టు కాదు" అన్నాడు విసురుగా.

సుబ్బారావుగారు తెల్లబోయి నిర్జీవంగా నవ్వుతూ వరసన్నగారి వంక చూశాడు.

ఆయన పేపరులో దాక్కొని తెగ చదివేస్తున్నాడు.

"ఆయనవంక చూస్తారెందుకూ? ఆయనా ఓరాయి విసుర్తాడనా? విసిర్నా ఆయనకైతే చెల్లింది. చెల్లినా ఆయన అలా విసరడు. ఆయన మిత్రుడు; మీరు కాబోయిన బంధువులు. అదే తేడా" అన్నాడు గణపతిగారు.

కథ ఈ ఘట్టంలో ఉండగా చూడవచ్చిన తుకారాం, అదనుచూచి, "సుబ్బారావుగారు దేవుడంటి మనిషండి. ఆయన్ని నిష్కారణంగా మాటలనకండి" అనేసి పరుగెత్తుకు చక్కాపోయాడు రామనాథంగారిని కేకేసుకు రావడానికి.

*　　*　　*

రామనాథంగారు సావట్లో అడుగుపెట్టేసరికి "ఇలాటి వాడికి నేను చచ్చినా నా పిల్లనివ్వను" అంటున్నారు సుబ్బారావుగారు.

"మీరిస్తే చేసుకునేవా డెవడు మా పిల్లాడికి సవాలక్ష సంబంధాలొస్తున్నాయి" అంటున్నారు గణపతిరావుగారు.

వరసన్నగారు నవ్వుతూ చుట్టతీసి అగ్గిపెట్టెకోసం వెతుక్కుంటున్నారు.

తుకారాం చటుక్కున గుమ్మందాటి పూలమొక్కల దగ్గిరున్న పచ్చగడ్డి పరకలు నాలుగు తెచ్చి గణపతిరావుగారికీ సుబ్బారావుగారికీ మధ్యన పడేశాడు.

అది భగ్గుమంది.

వరసన్నగారు గబుక్కున లేచి, ఆ మంటలో చుట్ట ముట్టించి పొగ పీల్చారు తృప్తిగా.

"అదేపాయె లెండి సుబ్బారావుగారూ. మా గణపతిగారబ్బాయికి పిల్లని మీరివ్వకపోతే నే నిస్తాను. ఏమంటారు బావగారు?" అన్నాడు వెటకారంగానవ్వుతూ.

"శుభం" అన్నారు గణపతిగారు.

"బావగారూ ఇంక మనం ఇంటికెళదాం రండి. ఇక్కడేం పని" అని సుబ్బారావుగారి భుజంమీద చెయ్యేసి ఇవతలికి తీసుకొచ్చారు—అంతవరకూ మాట్లాడకుండా నిల్చున్న రామనాథంగారు.

"సుబ్బారావుగారూ మీరు అర్జెంటుగా మీ సీతమ్మకి పెళ్లి చేసేస్తే మీ మాజీ బావగారికి చెప్పుదెబ్బ కొట్టినట్టవుతుందండి" అన్నాడు తుకారాం.

రామనాథంగారు ష్ అన్నారు. కోపం రెచ్చగొట్టె ఆ మైకంలో ఉండగా వాగ్దానాలు పుచ్చుకోడం ఆయనకి సుతరామూ ఇష్టంలేకపోయింది.

నిశ్శబ్దంగా ఇంటికెళ్ళారు.

అక్కడ కూచుని, సుబ్బారావుగారు మంచినీళ్లుతాగి తేరుకున్నాక కర్తవ్యం ఏమిటన్నారు విచారంగా.

"కర్తవ్యం మీవంటివారికి నేనా చెప్పేది?

(27-వపేజీ చూడండి)



ర్డు. ఇక్కడ యిల్లు ఖాళీగావుందని, వివరాలు మిమ్మల్లను కనుక్కోవచ్చుని." అని ఆయన చెప్పేసరికి నాకు మతిపోయినంత పని అయింది.

ఎవరో నా విరోధులు ఈపని చేసివుంటారని, నిజంగా ఏమీ అద్దెకిచ్చే భాగాలు లేవని నచ్చజెప్పి ఆయనను పంపించేటప్పటికి నా తల|ప్రాణం తోకకు వచ్చింది.

ఎవరు చేసివుంటారా అని ఆలోచిస్తూ వుండిపోయాను. తర్వాత మరల కథను వ్రాద్దామని మొదలుపెట్టాను.

ఇంతలో ఎవరో తలుపుకొట్టారు.

"సత్యనారాయణగారు మీరేనా" తలుపు తియ్యగానే ప్రశ్నించారు. వీరుకూడా యింటికోసమే వచ్చారట.

"అసెంబ్లీముందు వుంటే యీ అట్టను పట్టుకువచ్చాను. లేకపోతే ఇంకా చాలమంది పోటీకి రాగలరు. ఇళ్ళు దొరకటం కష్టంగా వుంది కనుక, క్షమించాలి."

"ఈ బోర్డు వేసినవా రెవరోగాని మీకూ శ్రమ కలిగించారు. నాకూ శ్రమ కలిగించారు. ఈ బోర్డు విషయం నాకు తెలియదు, నేను వేయలేదు, ఇక్కడ యిళ్ళు ఖాళీగాలేవు" అని చెప్పేసరికి ఆయన నిర్ఘాంతపోయారు. ఆశపడి వచ్చినందుకు మోసం జరిగిందేమిటా అనుకుంటూ వెళ్ళిపోయారు.

ఇక యింట్లో వుంటే లాభం లేదనుకుని బట్టలు వేసుకుని క్లబ్బుకు వెళ్ళాను.

మామూలుగా యింటికి తిరిగి వచ్చేవేళకి మా ఆవిడ తిరిగి వచ్చింది.

భోజనం చేస్తున్నప్పుడు అడిగింది మా ఆవిడ, కథ పూర్తయిందా అని. వ్రాయడానికి వీలుపడలేదని సాయంత్రం ఇంటి దగ్గర జరిగిన విచిత్రం ఆవిడతో చెప్పాను. ఇంతటి అఘాయిత్యానికి ఎవరు పూనుకొని వుంటారా అని అన్నాను.

ఫక్కునవవ్వి, తనే చేసినట్లు చెప్పింది మా ఆవిడ విజయగర్వంతో. "నేను యింట్లో లేకపోతే మీరు కథ పూర్తిచేసుకుంటానన్నారుగా ఎలాచేసుకుంటారో చూద్దామని, మా రాముడు కిచ్చి పంపించి ఈఅట్టలు కట్టించాను." అంది.

"ఇప్పటికి ఓడిపోయినట్లేలే" ఓటమిని అంగీకరించాను "అనువుగానివేళ అధికులమనరాదు." కనుక భోజనాలయినయ్యి, కథ ప్రసక్తి లేకుండానే నిద్రపోయాను.

మరునాడు ఉదయమే కాఫీ సేవించి, బజారులో పనివున్నదని, బహుశః భోజనానికి రాకపోవచ్చునని చెప్పివెళ్ళాను. తాజ్ మహాలు హోటలులో గట్టిగా ఫలహారంచేసి సరాసరి పబ్లిక్ గార్డెన్సుకి వెళ్ళాను. ఒకమూల కూర్చొని కథ వ్రాయడం ప్రారంభించాను.

"శీను, అతనిభార్య సికింద్రాబాదు స్టేషనులో..." అది అక్కడే ఆపివేశాను.

సాయంత్రానికి ఇంకో కొత్తకథ వ్రాసి తీసుకెళ్ళి సంపాదకునికి అందించాను.

ఇంట్లో మరల కథ ప్రసక్తి రాలేదు.

ఆదివారం ఉదయం పత్రికలకుర్రవాడు 'శారద'ను తెచ్చియిచ్చాడు. నేను గదిలో గడ్డం చేసుకుంటున్నాను. మా ఆవిడా పత్రికను తీసుకుని పేజీలు తిరగవేస్తూ నా పేరన కథ చూచి ఆశ్చర్యపోయింది. పూర్తిగా కథ చదివి, పటరానంత కోపంతో గదిలోకి వచ్చింది ఒకచేత్తో పత్రిక పుచ్చుకొని.

"ఇదంతా వ్రాయమని ఎవరు చెప్పారు" గర్జించింది.

"ఏం కథ బాగాలేదా? బాగాలేదని సంపాదకునికి ఒకజాబు వ్రాయి. జన్మలో కథ వ్రాయమని నన్ను అడగడు. నీకూ శ్రమ తప్పుతుంది. నాకూ శ్రమ తప్పుతుంది. ఊళ్ళో వాళ్లు అనవసరంగా యిక్కడికి రాకుండా తప్పుతుంది." అన్నాను కొంటెగా.

"ఎన్నిఏళ్లువచ్చినా కుర్రతనపు చిలిపిచేష్టలుమాత్రం పోవు. మీకే పంతం నెగ్గించుకున్నారులెండి." ★

(16-వ పేజీ తరువాయి)

తాపీగా ఆలోచించండి" అన్నాడు రామనాధంగారు లాలనగా.

సుబ్బారావుగారు ప్రసన్నుడయ్యాడు. "అహా అసలు నెంబరుగురూ" అన్నాడు.

రామనాధంగారు చిన్న పొడిదగ్గు దగ్గి ఉపక్రమించారు.

"మంత్రి కాబోయేముందు మంచిపని చెయ్యాలన్నారు. మా అబ్బాయి మీ పిల్లని చేసుకుంటానని పట్టుబట్టి ఇంకెన్ని సంబంధాలొచ్చినా తిరగ్గొడుతున్నాడు. మీ సీతమ్మకీ ఇష్టమేట. ఇక మా మాటఅంటారా చెప్పేదేముంది.మీవంటివారితో వియ్యం... మరి మీరుశాంతును చెయ్యడమే తరువాయి" అన్నారు తాపీగా.

సుబ్బారావుగారు చుట్టూ పరకాయించి చూశారు. గదిగుమ్మానికి చేరబడి రామనాధంగారి భార్య నిల్చుంది.

"అవునన్నగారూ ఊ అనండి"అందామె.

సీత వెనకాల నించుంది తినవేషే చూస్తూ. కొంచెం అసింటా తుకారాం నిలబడి ఆతృతగా చూస్తున్నాడు.

సుబ్బారావుగారు గంభీరంగా మొహం పెట్టి ఆలోచించారు. చుట్టూ పరకాయించారు.

"అప్లికెంట్ ఏడి ?" అన్నారు.

"అబ్బాయ్ ఇలారా" అని రామనాధంగారు కేకేశారు.

గురునాధం వచ్చాడు మెల్లిగా.

"ఏవోయ్ మాపిల్లని చేసుకోవాలనుకుంటున్నావా ?" అన్నారు సుబ్బారావుగారు.

"మరేండి" అన్నాడు గురునాధం మెల్లిగా.

"ఏమే సీతా నచ్చాడా?"

సీత నవ్వింది; క్షేమించినవాడిని పెళ్లాడబోయే పిల్లలా.

"శుభం. శాంతునైపోయింది పెళ్ళిముహూర్తం పెట్టించండి బావగారూ" అన్నారు సుబ్బారావుగారు.

అందరి మొహాలూ వికసించాయి ఆనందంతో.

హీరో గురునాధరావు ముఖారవిందం మాత్రం కొస్త తటపటాయిస్తోంది.

"ఏమిట్రా" అన్నారు రామనాధంగారు.

"గు...గుండు...కొ ...కొంచెం అగిము...ముహూర్తం" అన్నాడు గురునాధం గుటకలు మింగుతూ.

"హారినీ...గుండు గురించి కూడానెంగే?...నెక్షవ క్రాపింగు ఇట్టే పెరుగుతుంది భయపడకు. మీ నాన్నజీతం అనుకున్నావేమిటి, ఒకంతటా పెరక్కపోడానికి ?" అన్నారు సుబ్బారావుగారు ఫెళఫెళ నవ్వుతూ.

"—లేపోతే నీ మావగారి అదృష్టం అనుకున్నావా" అని రామనాధంగారు అందుకోబోయారుగాని, కోలేదు; తమాయించుకున్నారు.

* * *

పెళ్లి మర్నాడురాత్రి గురునాధరావు సీతకి తనడైరీ వినిపించి తనుపడ్డ వేదనని వివరించాడు.

"సీతా నీకోసం ఎన్నిసంబంధాలొదిలేశానో చూశావా; మీ నాన్నగారు మంత్రిపదవికోసం ఉద్యోగాలూ ప్రాక్టీసూ వదిలేసినట్టు. ఎటొచ్చి నేను సాధించాను. ఆయన ఇంకా లేదు. సాధిస్తారనుకో."

"ఈముక్క నాదగ్గిరంటే అన్నారుగాని మానాన్నదగ్గి రన్నారంటే జాగర్త. ఆయన సుభ్భరంగా ప్రాక్టీసు చేద్దామని నిశ్చయించుకొన్నారు" అంది సీత నవ్వుతూ.

* * *

"పది" అంది గదిలో గడియారం.

"మరేన్మీ" అంది సుబ్బారావుగారింటి గడియారం ప్రతిధ్వని... ★